క్లుప్తంగా

బాధితులకు పరామర్శ



పెద్దనపల్లిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నవీన్ నిశ్చల్

చిలమత్తూరు: టీడీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి ఇచ్చిన కేసు ఆధారంగా అరెస్ట్ అయిన వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు పెద్దనపల్లికి చెందిన శివప్ప, వెంకట్‌రాముడు కుటుంబ సభ్యులను మాజీ ఆగ్రోస్ చైర్మన్ బి. నవీన్ నిశ్చల్ శనివారం పరామర్శించారు. ఇదే కేసులో వైస్ సర్పంచ్ నీలావతి భర్త అరెస్ట్ కాగా ఆమెనూ పరామర్శించారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నవీన్‌నిశ్చల్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను టీడీపీ నేతలు వేధిస్తున్నారని, దాడులు చేయడమే కాకుండా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయం వచ్చినప్పుడు టీడీపీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ సభ్యుడు జగన్మోహన్‌రెడ్డి , సీనా స్వామి తదితరులున్నారు.

పునాదులు బలంగా ఉంటేనే అద్భుత ఫలితాలు



మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఆచార్య

హిందూపురం టౌన్: విద్యార్థులకు చిన్నప్పటి నుంచే దేశభక్తి, సమైక్యత, కష్టపడేతత్వం, పెద్దలను గౌరవించడం లాంటివి అలవాటు చేస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఎస్‌సీఈఆర్‌టీ రాష్ట్ర పరిశీలకులు గంగిరెడ్డి, వికసిత్ భారత్ ప్రచారకులు ప్రొఫెసర్ ఆచార్య తెలిపారు. శనివారం మండల పరిధిలోని బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఒకటి, రెండు తరగతులకు బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్‌పై 5వ విడత శిక్షణ ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పునాదులు బలంగా ఉంటేనే అద్భుత ఫలితాలు వస్తాయని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని చూపిస్తున్న ప్రిన్సిపాల్ మద్దిలేటి

మడకశిరరూరల్: అనంతపురంలో నిర్వహించిన ప్రాంతీయ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌లో గుండుమల పాలిటెక్నిక్ కళాశాలలో తృతీయ సంవత్సరం ఈఈఈ విభాగం చదువుతున్న విద్యార్థిని భూమిక ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మద్దిలేటి తెలిపారు. లాంగ్‌జంప్, హైజంప్, ట్రిపుల్ జంప్ ప్రథమస్థానంలో నిలిచి వ్యక్తిగత ఓవరాల్ చాంపియన్ ట్రోఫీ అందుకుందన్నారు. జనవరిలో విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటుందన్నారు. అలాగే ద్వితీయ సంవత్సవం విద్యార్థి చందన 800 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానంలో నిలిచిందన్నారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో ఉచిత శిక్షణ

పెనుకొండ: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెనుకొండ పీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్‌లో ఈ నెల 27 నుంచి డొమెస్టిక్ డేటా ఆపరేటర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు, కమిషనర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ ఆపై చదివిన వారు అర్హులన్నారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9676706976ను సంప్రదించాలన్నారు.

నవోదయలో మెడికల్ క్యాంపు

లేపాక్షి: స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం అల్యూమిని అసోసియేషన్ ఆఫ్ జవహర్ నవోదయ విద్యాలయం (ఏఏజేఎన్‌వీఎల్) లేపాక్షి ఆధ్వర్యంలో 13వ బ్యాచ్ (1999–2006)కు చెందిన పూర్వ విద్యార్థులు మెడికల్ క్యాంపును నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేసారు. అనంతరం పూర్వ విద్యార్థులకు నవోదయ ప్రీమియర్ లీగ్ (ఎన్‌పీఎల్) బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ మ్యాచ్‌లను నిర్వహించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మడకశిరరూరల్: మండల పరిధిలోని బుళ్లసముద్రం వద్ద శనివారం తెల్లవారజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలు, చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వైఎస్సార్‌సీపీ నాయకులు పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, రాష్ట్ర వక్కలిగ సంఘం విభాగం అధ్యక్షుడు రంగేగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు మూర్తి, ఎంపీపీ కవిత, వైఎస్ ఎంపీపీ ఎస్ఎన్ మూర్తి ఆస్పత్రిలో వారిని పరామర్శించారు.

జీవించు వందేళ్లు..

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఊరూ వాడా సంబరంగా జరుపుకున్నారు. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లోనూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు, జగన్ అభిమానులు శనివారం పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టడంతో పాటు జోరుగా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.

వర్ధిల్లు వెయ్యేళ్లు



హిందూపురం: పేదలకు చీరలు పంపిణీ చేసిన వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక



అమరాపురం: వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, పార్టీ శ్రేణులు

- ఘనంగా జననేత వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మేలును గుర్తుచేసుకున్న జనం

హిందూపురం: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల ఆశాజ్యోతి అని మాజీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ కొనియాడారు. టీచర్స్‌కాలనీలోని పార్టీ కార్యాలయం వద్ద వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు లగేజ్ బ్యాగులను అందించారు. కార్యక్రమంలో లేపాక్షి జెడ్పీటీసీ బాణాల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, ఎంపీటీసీ సభ్యుడు షామింతాజ్, సర్పంచ్ నాగేంద్ర, ప్రభాకర్‌రెడ్డి, శెట్టిపల్లి జగన్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కెనడాలో వేడుకలు

వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో కెనడాలో వైఎస్సార్‌సీపీ కమిటీ సమక్షంలో శనివారం వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా వర్చువల్‌గా వేడుకల్లో పాల్గొన్నారు.

పరిగి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించి కేక్ కట్ చేసి వంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్, సర్పంచులు లక్ష్మీదేవి, మంజునాథ్‌రెడ్డి, బాలకృష్ణ, సాకమ్మ, అరుణ, ఎంపీటీసీలు లింగమ్మ, లక్ష్మీ, చిక్కన్న, మారుతీరెడ్డి, నారాయణరెడ్డి, శకుంతల, కోఆప్షన్ మెంబర్ సలీం, ముఖ్య నాయకులు సింగారెడ్డి, శివశంకర్, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ సీఎం జగన్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ లీలావతి, ఎంపీటీసీ సభ్యులు ఆదినారాయణ, అశ్వత్థప్ప, సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శనివారం సాయంత్రం వైస్ ఎంపీపీ అంజనరెడ్డి ఆధ్వర్యంలోనూ వేడుకలు నిర్వహించారు.

పెనుకొండ రూరల్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని చోట్ల కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వైఎస్సార్‌సీపీ వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్ అని కొనియాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ నరసింహులు, సీనియర్ నాయకులు వైశాలి జయశంకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రొద్దం సి.నారాయణరెడ్డి, బోయ బాబు, శ్రీరాములు, యాసిన్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: జననేత, మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకి పంచాయతీ కేంద్రంలోనూ వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ తాలూకా బూత్ ఇన్‌చార్జ్ నాగేంద్ర, జేసీఎస్ మండల కన్వీనర్ కేటీ నాగేంద్ర, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు , కార్యకర్తలు మాజీ సీఎం జగన్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగమ్మ, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్లు నారాయణరెడ్డి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ మేదర శంకర, మాజీ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పాలసముద్రం ఫక్రుద్దీన్ సాహెబ్, బూదిలి సహకార సంఘం అధ్యక్షుడు రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పావగడ: తాలూకాలోని లింగదహళ్లిలో శనివారం ఏపీ మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలిలో కేక్ కట్ చేశారు. సణ్ణారెడ్డి, రామలింగారెడ్డి, వేణుగోపాలరెడ్డి, మదన్ రెడ్డి, మునీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ రాధమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, ఎంపీటీసీ సభ్యుడు పాతలింగప్ప, సర్పంచులు రంగస్వామి, అశ్వత్, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సీ కొడిగేపల్లిలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మూర్తి, సర్పంచ్ కవిత పాల్గొని కేక్ కట్ చేశారు. కదిరేపల్లిలో సర్పంచ్ నర్సేగౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

చిలమత్తూరు: మండల కేంద్రంలోని మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రామక్రిష్ణారెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాఘవేంద్రరెడ్డి, మండల కన్వీనర్ మద్దిపి లక్ష్మీనారాయణ, షాకీర్, శంకర్‌రెడ్డి, శ్రీనాథరెడ్డి, నయాముల్లా తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: మండల వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎం కొత్తపల్లి దళితవాడలో మండల పార్టీ కన్వీనర్ బోయ తిమ్మయ్య, మండల కేంద్రంలో రవిశేర్‌రెడ్డి, పెద్దమంతూరులో సర్పంచ్ అశ్వర్థమ్మ, గొంచిరవి, కంబాలపల్లిలో ప్రభాకర్ లక్ష్మానిపల్లిలో శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు అక్కులప్ప, సి.నారాయణరెడ్డి, ఎన్ నారాయణరెడ్డి, వీరేష్, లక్ష్మీనారాయణరెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, బి.నారాయణరెడ్డి, మారుతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలను పట్టణంలోని కోర్టు ఆవరణంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి నాగరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, జావేద్, నాగిరెడ్డి, బాలాజీ, విశ్వనాథ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అగళి: మండల వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

హిందూపురం: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల నడుమ టీఎన్ దీపిక, నియోజకవర్గ నాయకుడు గుడ్డంల్లి వేణురెడ్డి కేక్ కత్తిరించి పంచిపెట్టారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తర్వాత పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. దీపిక మాట్లాడుతూ జగనన్న సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన అందించారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అటకెక్కించి రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. సూపర్ సిక్స్ అంటూ ఏ పథకాన్ని అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ఏ.శివ, పట్టణ, మండల కన్వీనర్లు మన్సూర్‌ఖాన్, రాము, సీఎస్‌పీ నాగరాజు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నాగమణి, బూత్ కమిటీల జిల్లా అధ్యక్షుడు వాల్మీకి లోకేష్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు మహేష్ గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడి మార్కెట్ చాంద్, శివశంకర్‌రెడ్డి, లేపాక్షి వైస్ ఎంపీపీ శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పావగడలో వైఎస్ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన కటౌట్

మడకశిర: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు మడకశిరలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఆపార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్‌కట్ చేశారు. కుంచిటి వక్కలిగ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రంగేగౌడు, ఎంపీపీ కవిత , రాష్ట్ర కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, నాయకులు ఎస్ఎన్ క్రిష్ణమూర్తి, నరసింహమూర్తి, జయరాజు, రామచంద్రారెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

హిందూపురం: మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం కిరికెర అయ్యప్పస్వామి ఆలయంలో కొటిపి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక, నియోజకవర్గ నాయకుడు వేణురెడ్డిల నేతృత్వంలో అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేశారు. అలాగే హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎం బలరాంరెడ్డి స్వగృహం వద్ద పార్టీ అభిమానులు, అనుచరులతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పట్టణంలోని 32వ వార్డు ఇన్‌చార్జి హుమయూన్ ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకున్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్

అమరాపురం: 'మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారు. సంక్షేమ ప్రదాతగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు' అని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్‌లతో కలిసి ఈరలక్కప్ప మాట్లాడారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అవినీతికి తావు లేకుండా రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగన్‌దేనన్నారు. విద్యార్థుల నుంచి మహిళలు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపీటీసీలు నారాయణ, కెంచప్ప, తదితరులు పాల్గొన్నారు.



హిందూపురం: సోషల్ మీడియా కార్యకర్తలకు గిఫ్ట్ ప్యాక్ అందిస్తున్న నవీన్‌నిశ్చల్



హిందూపురం: అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేస్తున్న దృశ్యం



కెనడాలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేస్తున్న చౌళూరు మధుమతిరెడ్డి



రొద్దం మండలం కొత్తపల్లిలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు



గోరంట్ల: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు



చిలమత్తూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పెనుకొండ కోర్టు ఆవరణలో వేడుకలు జరుపుకుంటున్న లీగల్‌సెల్ సభ్యులు



పరిగిలో వైఎస్ జగన్ బర్త్‌డేను జరుపుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



గుడిబండ: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సోమందేపల్లి: కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మడకశిర మండలం కదిరేపల్లిలో..



లేపాక్షిలో కేక్‌కట్ చేస్తున్న దృశ్యం



అగళి మండల కేంద్రంలో...



అమరాపురం మండలం బసవనపల్లిలో..



రొళ్ల: సంబరాల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పాదయాత్ర బృందానికి భోజన సదుపాయం

పెనుకొండ: ఉత్తర కర్ణాటక నుంచి పుట్టపర్తి శ్రీసత్యసాయి బాబా దర్శనానికి వెళుతున్న కర్ణాటక భక్తులకు స్థానిక సత్యసాయి భజన మండలి సభ్యులు శనివారం భోజన సదుపాయం కల్పించారు. 500 కిలోమీటర్ల మేర 25 మంది పాదయాత్ర బృందం అఖండ సత్యసాయి భజనతో పెనుకొండకు చేరుకుంది. బృందానికి స్థానిక భక్తులు స్వాగతం పలికి భోజన ఏర్పాటు చేశారు.

చట్టాలపై అవగాహన అవసరం



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

హిందూపురం అర్బన్: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎస్‌డీజీఎస్, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో చట్టాలు, న్యాయంపై అవగాహన కల్పించడం కోసం వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు.

ఆండాళ్ అమ్మవారికి పూజలు

హిందూపురం: ధనుర్మాసం సందర్భంగా పట్టణంలోని బెంగళూరు రోడ్డులో లక్ష్మీ హయగ్రీవ ఆలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకీలో కొలువుదీర్చి పూజలు నిర్వహించి కన్యలచే ఆండాళ్ అమ్మవారిని ప్రాకారోత్సవం నిర్వహించారు. మంగళ హారతులు ఇచ్చి పూజలు చేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తి విగ్రహంతో ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



విద్యుదాఘాతంతో ఎద్దు మృతి



లేపాక్షి: మండలంలోని బసవనపల్లికి చెందిన ఆదిమూర్తిరెడ్డికి చెందిన ఎద్దు విద్యుదాఘాతంతో మృతి చెందింది. శనివారం పొలంలోని స్టేవైర్ తగిలి ఎద్దు చనిపోయిందని బాధిత రైతు తెలిపారు. రూ.50 వేల నష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.